జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
సోమవారం | 8 | సెప్టెంబర్ | 2025 ♦ పేజీలు : 3

## చల్లగుండ్లను పరామర్శించిన మంత్రి తుమ్మల



**సత్తుపల్లి సెప్టెంబర్07(ప్రజా జ్యోతి):** సీనియర్ కాంగ్రెస్ నాయకులు, తుమ్మల ముఖ్య అనుచరుడు చల్లగుండ్ల నరసింహా రావు ఇటీవల వైరల్ ఫీవర్ తో బాధపడు తుంటే, విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వారి స్వగృహానికి ఆది వారం వచ్చి ఆయనను పరామర్శించారు. ఆరోగ్యం ఎలా ఉంది,ఏమైనా ఇబ్బంది ఉందా అంటూ పరామర్శించారు. ఆరోగ్య విషయంపై జాగ్రత్తగా ఉండాలని పలు సూచనలు సలహాలు అందించారు. ఆయన వెంట మిస్ట్ కళాశాల అధినేత చలసాని సాంబశివరావు, వెల్ది జగన్మోహన్రావు, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి,కొప్పుల నరేందర్ రెడ్డి,ఆంగోతు రామారావు, గఫార్, కాంగ్రెస్ నాయకులు,అభిమానులు ఉన్నారు.



2 లో

# ఎంజేబీఎస్ పాఠశాల ఆవరణంలోనే రాత్రి భోజనం

- రోడ్డుపై చాలీచాలని వెలుతురులో భోజనం చేస్తున్న విద్యార్థులు
- కనీస సౌకర్యాలు లేక దిన దినగండంగా నెట్టుకొస్తున్న విద్యార్థులు
- కొరవడిన ఉన్నతాధికారుల పర్యవేక్షణ
- ఉన్నతాధికారులు స్పందించాలని కోరుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు

నిరుపేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో వసతులు కరువయ్యాయి.పట్టించుకునే వారు లేకపోవడంతో అధికారుల ఇష్ట రాజ్యం అవుతుంది,వివరాల్లోకి వెళ్తే మండల కేంద్రంలో మహాత్మా జ్యోతీభాపులే సాంఘీక సంక్షేమ బాయ్స్ హాస్టల్ నందు విద్యార్థులకు రాత్రి భోజనం పాఠశాల ఆవరణంలో గల రోడ్డుపై చాలీచాలని వెలుతురులో విద్యార్థులకు హాస్టల్ వార్డెన్ భోజనం పెట్టడం చూసి తల్లిదండ్రులు తీవ్ర అసహ్యం వ్యక్తం చేస్తున్నారు,వెలుతురు లేని ప్రదేశంలో భోజనం పెట్టడం చూస్తే అధికారులకు ఎంత నిర్లక్ష్యంగా ఉన్నారో అర్థమవుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు.

## ఉపాధ్యాయ ఉద్యమ నేత, సీపీఎం రాష్ట్ర నాయకులు జియావుద్దీన్ మృతి

- సంతాపం తెలియజేసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి
- బిఆర్ఎస్, సిపిఎం నాయకులు.



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 7, ప్రజాజ్యోతి:** తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు గ్రామానికి చెందిన యూటీఎఫ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కోశాధికారి, సీపీఎం రాష్ట్ర నాయకులు సయ్యద్ జియావుద్దీన్ హఠాన్మరణం పట్ల ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఐటీడీఏ ఉమ్మడి జిల్లా పరిధిలో

మిగతా 2 లో...

## స్థానిక సంస్థల ఓటర్ జాబితాపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక సంస్థల ఓటర్ జాబితాపై సెప్టెంబర్ 8న జిల్లా స్థాయిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ఎన్నికల కమీషనర్ స్థానిక సంస్థలైన ఎంపిటిసి, జెడ్పిటిసి వారీగా ఓటర్ జాబితా, పోలింగ్ స్టేషన్ ల జాబితా తయారు చేయాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, దీనిపై జిల్లా స్థాయిలోని వివిధ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సెప్టెంబర్ 8న సాయంత్రం 4.30 గంటలకు కలెక్టరేట్ సమావేశం మందిరంలో సమావేశం ఏర్పాటు చేశామని, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఉపాధ్యాయ ఉద్యమ నేత, సీపీఎం రాష్ట్ర నాయకులు జియావుద్దీన్ మృతి

(మొదటి పేజీ తరువాయి...)

ఆదివాసీ పిల్లలకు మంచి విద్యాబోధనకు కృషి చేసిన ఆశ్రమ పాఠశాల హెడ్మాస్టర్ గా, వార్డెన్ గా, ఉపాధ్యాయ ఉద్యమ నేతగా తనదైన ముద్ర వేసుకున్నారని పేర్కొన్నారు. జియావుద్దీన్ కుమారుడు, నవతెలంగాణ బ్రాంచ్ మేనేజర్ ఎస్ డీ. జావీద్, ఇతర కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ.. భగవంతుడు వారికి ఈ విషాద సమయంలో మరింత ధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు.

**ప్రశ్నించే గొంతుక మూగబోయింది నివాళులర్పించిన బిఆర్ఎస్ నేతలు ...**

ప్రశ్నించే గొంతుక మాజీ ఉపాధ్యులు కామ్రేడ్ జియావుద్దీన్ మృతి చెందిన వార్త తెలుసుకున్న బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బాష బోయిన వీరన్న, ఉపాధ్యక్షులు ఆర్మీ రవి, చంద్రు తండా మాజీ సర్పంచ్ బోడ మంచా నాయక్, ఖమ్మం పట్టణం ముస్తాఫ్ నగర్లో వారి నివాసానికి వెళ్లి జియావుద్దీన్ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపం వ్యక్తం చేశారు

**సిపిఎం నేత జియావుద్దీన్ కు నివాళులర్పించిన సిపిఎం శ్రేణులు**

జియావుద్దీన్ మృతదేహంపై జెండా కప్పి నివాళులర్పించిన సిపిఎం నాయకులు. అనంతరం సంతాప సభ జరిగింది ఈ యొక్క సభలో సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ కామ్రేడ్ జియావుద్దీన్ లేని లోటు పార్టీకి తీరని లోటు అని గ్రామాల్లో పార్టీని విస్తరించడం కోసం ఆకలి దప్పికలు లేకుండా కృషి చేసిన మహనీయుడని జెడ్పి కోఆప్షన్ మెంబర్గా మండల సమస్యలపై గల మెత్తి వాటి పరిష్కారం కోసం పనిచేసిన నాయకుడని గ్రామ గ్రామాన పార్టీని విస్తరించటం కోసం అహర్నిశలు కృషి చేశాడని ఆయన ఆశయ సాధన కోసం కార్యకర్తలందరూ కంకణబద్ధులు కావాలని కష్టపడి పని చేసే పార్టీని ముందుకు నడిపే దాంట్లో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ యొక్క కార్యక్రమంలో తుళ్లూరు నాగేశ్వరావు, అంగిరేకుల నరసయ్య, బింగి రమేష్, దాసరి మహేందర్, కొలుచలం స్వామి, కాంపాటి బాబురావు, దొండేటి నిర్మల్ రావు, వశపొంగు వీరన్న, వెంకన్న, గుండమల్ల ఉపేందర్, నిరుసుల వెంకటేష్, మోర ఉపేందర్ రెడ్డి, రావుల కృష్ణారెడ్డి, రావుల వెంకట రామిరెడ్డి, దొండేటి సుగుణమ్మ, దిండు మంగపతి, ఎర్ర పుష్పవతి, రజియా బేగం, తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 9న జాబ్ మేళా నిర్వహణ : జిల్లా ఉపాధి అధికారి శ్రీరామ్

- ఖమ్మం రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్ లో 25 ఉద్యోగాలకై జాబ్ మేళా నిర్వహణ

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం ఖమ్మం రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్ లో ఉద్యోగాలు కల్పించుటకు సెప్టెంబర్ 9న మంగళవారం ఉదయం 10.00 గంటలకు గాంధీ చౌక్ లోని కోటక్ మహేంద్ర బ్యాంక్ పైన గల రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్, ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కొండపల్లి శ్రీరామ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఖమ్మం జిల్లాలో పని చేసే విధంగా రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్ లో రిలేషన్ షిప్ మేనేజర్ పోస్టులకు ఏదేని డిగ్రీ అర్హత గల 18 నుండి 45 సంవత్సరాల వయస్సు గల యువతీ, యువకులు అర్హులని, ఎంపికైన వారికి వేతనం 20 వేల నుండి 50 వేల వరకు ఉంటుందని అన్నారు.మొత్తం 25 ఉద్యోగాల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు అర్హత గల యువతీ, యువకులు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కలుపు మందు తాగి వృద్ధుడు మృతి



**సత్తుపల్లి సెప్టెంబర్07(ప్రజాజ్యోతి)** కలుపు మందు తాగి ఓ వృద్ధుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని సిద్ధారం గ్రామంలో చోటు చేసుకుంది. ఏ.ఎస్.ఐ ప్రతాపరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మోరంపూడి మాధవ రావు (68) చిన్న కిరాణా కొట్టు నడుపుతూ అతని భార్య సరోజినితో జీవనం సాగిస్తున్నారు. అతనికి గత నెలలో ఆరోగ్యం సరిగా లేకపోవడంతో హైదరాబాదులో ప్రైవేట్ హాస్పిటల్లో చూపించటంతో, నరాల బలహీనతన చెప్పి మందులు వాడుతున్నారు. ఈ క్రమంలో అతను అనారోగ్యంపై బాధపడుతూ శనివారం కలుపు మందు తాగి వాంతులు చేసుకుంటుండగా, గమనించిన భార్య ప్రభుత్వాస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినారు. కూతురు గాదె సత్యవాణి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఎంజేబీఎస్ పాఠశాల ఆవరణంలోనే రాత్రి భోజనం


**బోనకల్,సెప్టెంబర్ 07,(ప్రజాజ్యోతి):** నిరుపేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో వసతులు కరువయ్యాయి.పట్టించుకునే వారు లేకపోవడంతో అధికారుల ఇష్ట రాజ్యం అవుతుంది,వివరాల్లోకి వెళ్తే మండల కేంద్రంలో మహాత్మా జ్యోతీభాపులే సాంఘీక సంక్షేమ బాయ్స్ హాస్టల్ నందు విద్యార్థులకు రాత్రి భోజనం పాఠశాల ఆవరణంలో గల రోడ్డుపై చాలీచాలని వెలుతురులో విద్యార్థులకు హాస్టల్ వార్డెన్ భోజనం పెట్టడం చూసి తల్లిదండ్రులు తీవ్ర అసహ్యం వ్యక్తం చేస్తున్నారు,వెలుతురు లేని ప్రదేశంలో భోజనం పెట్టడం చూస్తే అధికారులకు ఎంత నిర్లక్ష్యంగా ఉన్నారో అర్థమవుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. విద్యార్థులు భోజనం చేసేందుకు డైనింగ్ హాల్ ఉండగా రాత్రి 8 గంటల సమయంలో బయట పెట్టడం ఏమిటని వారు ప్రశ్నించటమే కాకుండా, విద్యార్థులు రాత్రి సమయాల్లో కాలకృత్యాలకు వెళ్లాలంటే బయట ఆవరణంలో వీధి దీపాలు లేక చీకట్లో ఇబ్బందులు పడుతున్నారని తెలియజేస్తున్నారు,ఇదే విషయమై ఉపాధ్యాయులకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోవడం లేదంటూన్నారన్నారు,వర్షాకాలం కావడంతో రాత్రి వేళల్లో పాములు తేళ్లు సంచరించే అవకాశం ఉందని విద్యార్థుల సంక్షేమాన్ని పట్టించుకోకుండా అధికారుల నిర్లక్ష్యం గా వివరించడం పట్ల వారు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు, మండల కేంద్రంలో ఉన్న ఈ హాస్టల్లో అధికారులు నామ మాత్రంగా పర్యవేక్షణ చేసి వదిలేస్తున్నారని,ఇప్పటికైనా మండల ఉన్నత అధికారులు పర్యవేక్షణ చేసి విద్యార్థులకు సరైన వసతులు అందేలా చర్యలు చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు ముక్తకంఠంతోకోరుతున్నారు. ఏటీపీ వివరణ: ఇదే విషయమై మహాత్మ జ్యోతిబా పూలే సాంఘిక సంక్షేమ కళాశాల అసిస్టెంట్ ప్రిన్సిపల్ ని వివరణ కోరగా శనివారం రాత్రి పాఠశాల ఆవరణంలో భోజనం పెట్టిన మాట వాస్తవమేనని,పాఠశాలలో గల డైనింగ్ హాల్లో కరెంటు అప్ అండ్ డౌన్ అవడంతో విద్యార్థులకు ఇబ్బంది కలగకూడదని ఉద్దేశంతో అక్కడ ఏర్పాటు చేసినట్లు తెలిపారు, ఎలక్ట్రీషన్ కు సమస్యను తెలి పామని, అతను లేట్ అవ్వడంతోనే ఇలా జరిగిందని, త్వరలో విద్యుత్ సమస్య పరిష్కరించి డైనింగ్ హాల్ లోనే విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేస్తామని తెలిపారు.

## పాలేరు ఖమ్మం తుది వరకు తుమ్మలే అభివృద్ధి ప్రధానం..



**పాలేరు, సెప్టెంబర్ 7 ( ప్రజాజ్యోతి ):** పాలేరు నుండి ఖమ్మం జిల్లా ప్రజలకు తుమ్మల ఐదు దశాబ్దాల రాజకీయ జీవితా న్ని ఖమ్మం జిల్లా ప్రజలు తుమ్మల చేసిన అభివృద్ధి దీనికి ప్రధాన కారణమని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు.ప్రభుత్వ వేతిరేకత,నాయకుల సమన్వయ లోపం అభివృద్ధి ప్రజా సంక్షేమపై ప్రజా సేకరణ చేపట్టగా అన్ని అంశాలు పక్కన బెట్టి ప్రాముఖ్యంగా తుమ్మల ప్రస్తావన చెప్పటం విశేషం. పార్టీ ఏదైనా ప్రభుత్వం పనితీరు ఎలా ఉన్న తుమ్మల అభివృద్ధి ఈ జిల్లా మరువలేనిది విడదీయలేనిది.అని సామాజికవేత లోడిగ వెంకన్న యాదవ్ అన్నారు. విచిత్రం ఏమిటంటే వయస్సు తో సంబంధం లేకుండా తుమ్మల జీవించి ఉన్నంతవరకు,ఖమ్మం జిల్లా ప్రజలకు ప్రజాసేవలో ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు. అభివృద్ధి అంటే తుమ్మలతోటే అది సాధ్యమన బలమైన ముద్ర ప్రజల మనసులో నాటుకుపోయింది. ఆ ముద్ర ప్రజల గుండెల్లో గూడుకట్టుకుంది ప్రజల మాటల్లో విశ్వాసం మెండుగా కనిపించింది. వారసత్వ రాజకీయం కంటే తుమ్మల శాశ్వత ప్రజా నాయకుడిగా,జిల్లా ప్రజలు తుమ్మలపై నమ్మకం పెంచుకున్నారు.తుమ్మలకు ప్రత్యామ్నాయంగా కూడా ప్రజలు ఊహలోకి కూడా ఊహించటం లేదు దీనికి బలమైన కారణం అయిదు దశాబ్దాల నిమ్బ తగల మచ్చలేని రాజకీయ జీవితం జిల్లా కోసం వారు తప్పించిన తీరు,రైతంగానేటి,మట్టి వాసనను ముద్దగా మలిచిన వైనం రైతుల గుండెల్లో తుమ్మల రహదారులను పరిచింది. ఎడారిలో నీటిని పుట్టించి నెర్రెలు చాచిన నేలను నీటితో కాలువలను పరిచిన తీరు రైతు కళ్ళలోకి నీటి దారను నింపింది.ఆ ఆనందమే ప్రజాభిప్రాయ సేకరణలో తుమ్మలపై అభిమానము కట్టలు తెంచుకొని మాట్లాడేలా చేసింది.అభిమానుల గుండెల్లో గూడు కట్టుకున్న తీరు బయటపడింది. ఇంతటి అభిమానానికి ఆదరణకు చివర వరకు జీవించి ఉన్నంతకాలం తుమ్మల ఖమ్మం జిల్లా రాజకీయాల్లో ప్రజాప్రతినిధిగా ప్రజా సేవకుడుగా తుది శ్వాస వరకు ఉండాలని ప్రజలు కోరుకోవడానికి జిల్లా ప్రజలకు బలమైన కారణమే ఉంది.రాజకీయ ప్రభావితం ఎన్ టి ఆర్ అయినప్పటికీ చంద్రబాబు నాయుడు విజన్ తుమ్మల రాజకీయ జీవితాన్ని ఎంతోగా ప్రభావితం చేసింది. తుమ్మల అభివృద్ధి చంద్రబాబు నోట ఖమ్మం బహిరంగ సభలో చెప్పటం తెలుగుదేశం శ్రేణులను తుమ్మలపై అభిమానం పెంచుకునేలా చేసింది.ఇది ఒక కారణమైతే తుమ్మల సుదీర్ఘకాలం తెలుగుదేశంలో పని చేయటం వలన తెలుగుదేశం అభిమానులు తుమ్మల నుండి ఆ బంధాన్ని తెంచుకోలేకపోతున్నారు.వారు ఏ పార్టీలో ఉన్న రాజకీయాలకు అతిథముగా తుమ్మల మావాడు అనే భావనతో ఇప్పటికి ఉండటం ఇది తుమ్మల అదృష్టం. అనేక పథకాలు ప్రజలచేతకు చేర్చిన బాగారిదుడు,మన తుమ్మల అనే అభిప్రాయం కలిగి ఉన్నారు. ప్రజలు అంతేకాదు మట్టి రోడ్డు నుండి తారు రోడ్డు వరకు డొంక రోడ్డులో పొలాలకు హైవేలు తిరుగుతున్న తీరు ప్రజలకు కలలు కనిపిస్తుంది. భద్రాచలం ముప్పు నుండి కరకట్టతో ప్రాణం పోసిన ధన్యజీవి తుమ్మల. అంతటితో ఆగకుండా సీతారామ ప్రాజెక్టు ద్వారా పాలేరు ప్రజల పాదాలు కడుగుతా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పది లక్షల ఎకరాలకు నీరందించి ఖమ్మం జిల్లా రైతంగం కళ్ళల్లో ఆనందం చూడటమే నా జీవిత ఆశయం అని ఆ దిశగా పావులు కదిలిపి, దశలవారీగా నీటిని పరవాళ్ళు తొక్కించి పొలాలకు నీటిని తరలిస్తున్న తిరు ప్రజలకు ఆనందంగా కళ్ళారా చూస్తున్నాం.ఇది రానున్న రెండు ఏళ్లలో పూర్తి దశకు చేరుకుంటుంది.తుమ్మల జీవిత ఆశయము నెరవేరుతుంది.అని ప్రజలు రైతులు ప్రగాఢ విశ్వాసంతో ఉన్నారు.పాలేరులో చేసిన ప్రయత్నం మరోసారి ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండలంలో రూపకల్పన చేసి సుమారు 32 చెరువులు నింపే కార్యక్రమకు శ్రీకారం,చుట్టి సపలీ కృతం అయి తన నియోజకవర్గ ప్రజల కళ్ళల్లో ఆనందం ఉండేలా చేశారు.అదేగాక కాబోయే జిల్లా ప్రజలు తుమ్మల నిండు నూరేళ్లు బతకాలి అని జీవిత కాలము తుమ్మల సేవకుడిని రాజకీయాలకు ఆతిథ్యం గా ప్రజలు కోరుకుంటున్నారు.

## రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగి భూమిపై దౌర్జన్యం – పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు


T26180120264

**తిరుమ లాయ పాలెం, సెప్టెంబర్ 7, ప్రజా జ్యోతి :** తిరుమలాయ పాలెం మండలం బచ్చోడు గ్రామానికి చెందిన రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగి విజయ భూపాల్ తన వారసత్వ భూమిపై దౌర్జన్యం జరుగుతోందని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. తన కుమారులు అమెరికా, ఆస్ట్రేలియా, ఉద్యోగాల్లో ఉండడం వల్ల ఎక్కువకాలం వారి వద్ద ఉంటున్నానని, ఈ లోపాన్ని ఆసరాగా చేసుకుని కొంతమంది భూమిని అక్రమంగా ఆక్రమించడానికి ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. ఫిర్యాదులో ప్రతాపని గంగాధర్, అతని తమ్ముడు సత్యనారాయణ, ఆక్రమణకు పాల్పడుతున్నారని, నాపై మా కౌలు రైతు జక్కుల లింగయ్య పై భూ వివాదం గురించి కోర్టులో దావా వేశారని తరువాత దానిని వారిష్టానుసారంగా రద్దు చేసుకున్నారు. అయినప్పటికీ తిరిగి అదే వ్యక్తులు నాభూమిపై కన్నేశారు అని ఆవేదన వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 6న మధ్యాహ్న సమయంలో తన స్వాధీనంలో ఉన్న సర్వే నెంబర్ 186లోని 6 ఎకరాలు 20 గుంటల భూమిలో పులిపలుపుల సుధాకర్, తండ్రి సత్యం అక్రమంగా ట్రాక్టర్ తో చొరబడి దున్నేశాడని ఆయన ఫిర్యాదులో వివరించారు. ఇది న్యాయ విరుద్ధమని, చట్టాన్ని పక్కనబెట్టి తమ భూమిని దోచుకోవడానికి జరుగుతున్న ఈ దౌర్జన్యాలను గమనించి వెంటనే విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

## తెలంగాణ పోరాట నిప్పు కణిక రావి నారాయణరెడ్డి

- ఆయన స్ఫూర్తితో ఎన్నో ప్రజా ఉద్యమాలు
- వర్ధంతి సభలో సిపిఐ నేత బాగం




**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక తెలంగాణలో పోరాట అగ్గి రగిల్చిన వారిలో సుప్రసిద్ధ కమ్యూనిస్టు రావి నారాయణరెడ్డి ఒకరని ఆయన పోరాట నిప్పు కణిక అని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. నిజాం నిరంకుశ నియంతృత్వ పరిపాలనలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను చూసి బానిసలుగా బతుకుతున్న ప్రజలను చైతన్యపరిచిన ఘనుడు రావి నారాయణ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి,రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, ఎస్కె జానిమియా,కొండపర్తి –గోవిందరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి, రావి శివరామకృష్ణ,మిడికంటి వెంకటరెడ్డి, తాటి వెంకటేశ్వరరావు, మేకల శ్రీనివాసరావు, సాంబశివరెడ్డి, జిల్లా నాయకులు నూనె శశిధర్, వరదా నర్సింహారావు, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, మద్దోజు శ్రావణ్,బోడా వీరన్న, జాకీర్, సురేందర్, శ్రీనాథ్ రెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణిలో ఘనంగా గ్రాండ్ పేరెంట్స్ డే





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక త్రివేణి ప్రైమరీ విద్యార్థుల గ్రాండ్ పేరెంట్స్ ను స్కూల్ కి పిలిపించి వారి విశిష్టతను మరియు ఉమ్మడి కుటుంబం గొప్పతనాన్ని పిల్లలకు తెలియజేస్తూ పిల్లల ముందు వారి గ్రాండ్ పేరెంట్స్ ను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో త్రివేణి సంస్థల అధిపతి గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ తాతలు,అమ్మమ్మలు,నానమ్మలకు,పిల్లలకు ఉండే సంబంధాలు గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. వారి మధ్య ఉండే అనుబంధం ముచ్చట గొలుపుతుంది. మనవళ్లు,మనవరాళ్లను వారు చూసుకునే విధానం ముచ్చటేస్తుంది. అల్లరి చేస్తే చాలా ఆనందపడతారు.కబుర్లు చెబుతారు. పిల్లలు చెప్పేది మొత్తం వింటారు.చిన్న గాయమైనా, తనకు తగిలినంత బాధ పడిపోతుంటారు.పిల్లలు ఉన్న ప్రతి ఇంట్లో గ్రాండ్ పేరెంట్స్ తప్పక ఉండాలని తెలియజేశారు. ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ గ్రాండ్ పేరెంట్స్ అలాగే పిల్లల మధ్య ఎమోషనల్ బంధం ఉంటుందని చాలా అధ్యయనాలు వెల్లడించాయిని చెప్పారు. ఇది పిల్లలు అన్ని రకాలుగా ఎదగడానికి ఉపకరిస్తుందని తేల్చాయని వారి మధ్య ఉండే బాండింగ్ వల్ల ఇద్దరికీ ఎంతో ప్రయోజనం ఉంటుందని,చిన్న పిల్లలతో కబుర్లు చెప్పుకుంటూ, ఆడుకునే వృద్ధుల్లో వృద్ధాప్యం వల్ల వచ్చే కొన్ని సమస్యలు ఆలస్యంగా కనిపిస్తాయని పిల్లలు కొత్త విషయాలను నేర్చుకునేందుకు వృద్ధులు ఎంతో సాయం చేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ , పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇన్చార్జి చార్లెస్ సందీప్,ఉపాధ్యాయుని,పాధ్యాయులుపాల్గొన్నారు

## త్వరితగతిన పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మించండి డాక్టర్ మట్టా



**సత్తుపల్లి సెప్టెంబర్07(ప్రజా జ్యోతి):** వేంసూర్ మండలం కల్లూరు గూడెం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పామాయిల్ ఫ్యాక్టరీని త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సీనియర్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆదివారం పరిశీలించారు. ఫ్యాక్టరీ నిర్మాణ కాంట్రాక్టర్, సంబంధిత అధికారులను పిలిపించి త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తి చేయాలని, పరిసర ప్రాంత ప్రజలకు ఉపాధి అవకాశం కల్పించాలని వారికి సూచనలు,సలహాలు ఇచ్చారు. త్వరగా పూర్తి అయితే ఎంతోమందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు జరుగుతాయని, ఒక ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడం వలన చుట్టుపక్కల వారికి అనేక విధాలుగా ఆర్థికంగా బలపడే అవకాశం ఉందని అన్నారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఇమ్మినేని ప్రసాదరావు, వెంకటేశ్వరరావు, మండల నాయకులు,కాంగ్రెస్ అభిమానులు ఉన్నారు.

## నాయుడు సత్యనారాయణ మృతికి కూసంపూడి మహేష్ నివాళి



**సత్తుపల్లి సెప్టెంబర్07( ప్రజా జ్యోతి)** మదర్ తెరిసా విద్యాసంస్థల అధినేత, కమ్మ సంఘం నాయకులు నాయుడు వెంకటేశ్వరరావు వారి తండ్రి నాయుడు సత్యనారాయణ అనారోగ్యంతో శనివారం రాత్రి మృతి చెందినారు. ఆయన మరణ వార్త తెలుసుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపుడి మహేష్ ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో షేక్ చాంద్ పాషా,అద్దంకి అనిల్,యూత్ అధ్యక్షులు వల్లభనేని పవన్, తదితరులున్నారు.

## రాయిగూడెంలో బిఆర్ఎస్ గల్లంతు



**పాలేరు,సెప్టెంబర్.7 ( ప్రజా జ్యోతి):** నేలకొండపల్లి మండలం రాయిగూడెం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి గట్టి దెబ్బ తగిలింది.పది రోజుల వ్యవధిలో వరుసగా మూడోసారి పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెసులోకి చేరికలు జరగటంతో,గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ప్రభావం గల్లంతయింది.ఆదివారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి సమక్షంలో,మాజీ ఎంపీపీ కోరుకుంట్ల నాగేశ్వరావు ఆధ్వర్యంలో సుమారు 50 కుటుంబాలు బిఆర్ఎస్ కు రాజీనామా చేసి,కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకిఆహ్వానించారు.మహిళలు కూడా పెద్ద సంఖ్యలో పార్టీలో చేరటం విశేషం. దీంతో ఆ గ్రామంలో బిఆర్ఎస్ కి పార్టీకి పెద్ద దెబ్బ,తగిలిందని నేతలు వ్యక్తించారు.అభివృద్ధి సంక్షేమమే,ప్రజలు కాంగ్రెస్ వైపు ఆకర్షితులవుటానికి ప్రాధాన కారణమని పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి తగిన గౌరవ ప్రాధాన్యత, కల్పిస్తామని దయాకర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు,కొడాలి గోవిందరావు,కోసూరి పానకాలు,కుక్కల హనుమంతురావు,ఎన్నికె జానకి రామయ్య,కోసూరి రాజబాబు, లక్క రాముడు, వెన్న బోయిన కమలాకర్, ఇరగదిండ్ల నాగరాజు, కోసూరి రమేష్, యడవల్లి సైదులు,వెన్న బోయిన ప్రసాద్,కోసూరి రాంబాబు, పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి సెప్టెంబర్07(ప్రజా జ్యోతి ):** పట్టణంలోని తోట వెంకట్రావు వీధిలో కాకర్లపల్లి రోడ్డు లోగల హరివిల్లు ఫ్లెక్సీ సెంటర్ యజమానులు సత్యనారాయణ, రమణ వారి ముద్దుల మనవరాలు బారసాల వేడుకలను ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆమె చిన్నారిని ఎత్తుకొని ఆశీర్వదించినారు. ఆమె వెంట కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు, కమల్ పాషా, తోట సుజలా రాణి,సుధీర్,సుజాత,హారికా కాంగ్రెస్ నాయకులు కుటుంబ సభ్యులు ఉన్నారు.

## వైభవం గా సాగిన శివసాయినగర్ గణేష్ శోభయాత్ర

- కన్నులపండుగ గా సాగిన లడ్డు వేలంపాట రూ..27వేలు



**సత్తుపల్లి సెప్టెంబర్07(ప్రజా జ్యోతి ):** సత్తుపల్లి పట్టణం కాకర్లపల్లి రోడ్ నందు గల శివసాయినగర్ లో కొలువై ఉన్న గణేష్ శోభాయాత్ర శివసాయినగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్నా, పెద్దా అందరూ పాల్గోని నృత్యాలతో అలరిస్తూ, మిఠాయిలు మరియు ప్రసాదములు పంపిణీ చేస్తూ, నవరాత్రులు కొలువైన గణనాథుడు ప్రతి ఇంటికి వెళ్ళి దర్శనమివ్వడం జరిగింది. ప్రతి ఒక్కరూ ఎంతో భక్తి శ్రద్ధలతో,గణనాథుని యొక్క ఆశీర్వాదాలు పొందారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు,దాతలు, యువకులు, భక్తులు, శివసాయినగర్ ప్రజలంతా పాల్గొన్నారు. నవరాత్రులు గణేష్ చేతిలో కొలువైన లడ్డూలను వేలంపాట ద్వారా శివసాయినగర్ ప్రజలు అందుకున్నారు. 11 కిలోల లడ్డు ప్రసాదాన్ని శివసాయినగర్ కాలనీకి చెందిన మట్టెల వరలక్ష్మి స్వామి వారికి వితరణగా అందించారు. ఈ లడ్డు ప్రసాదమును శివసాయినగర్ కాలనీకి చెందిన మరీదు రాము, గోపి, సందీప్ లు కలసి రూ..27 వేల రూపాయలకు వేలంలో పాడి గెలుచుచుకున్నారు,అలాగే 3 కిలోల లడ్డు ప్రసాదమును బన్నీ కుటుంబము గణపతికి అందించగా దానిని దారా లక్ష్మణ్ ( కాపాలి సెల్ పాయింట్ )రూ..9500 రూపాయలకు పాడి గెలుచుకున్నారు, దానితోపాటు హుండీ వేలం కూడా కాపాలి లక్షణ్ 8500 కు గెలుచుకున్నారు. 2 కిలోల లడ్డు ప్రసాదంను కోటగిరి సాయిపవన్ కుటుంబము అందించగా రూ.. 9500 కు శివసాయినగర్ కాలనీకి చెందిన తాండ్ర ప్రవీణ్,సింధు దంపతులు గెలుచుకున్నారు. అలాగే ఒక కిలో లడ్డు ప్రసాదమును తాండ్ర సింధు కుటుంబము నుండి అందించగా దానిని బిందు కుటుంబము రూ..6600 కు పాడి గెలుచుకున్నారు.వేలం పాట అనంతరం గణేశుని శోభాయాత్ర శివసాయినగర్ కాలనీ అంతా నృత్యాలతో పాటలతో ఆనందంగా సాగింది.ఈ కార్యక్రమంలో శివ సాయి నగర్ ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. అనంతరం తామర చెరువు వద్ద విఘ్నేశుడు గంగమ్మ ఒడికి చేరడంతో నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది.

## గంగారం కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

- గ్రామ అభివృద్ధికి మధు బాబుకి సహకరిస్తాం



**సత్తుపల్లి సెప్టెంబర్ 07(ప్రజాజ్యోతి) :** మండల పరిధిలోని గంగారం గ్రామంలో దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు) ఆధ్వర్యంలో కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నికను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులందరూ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా యామాల ముత్యాలరావు,ఉపాధ్యక్షులు బండారు మారేశ్వరరావు, కార్యదర్శి కొడపాక గాంధీ,కార్యవర్గ సభ్యులు వాడే మల్లేశ్వరరావు,గజవెల్లి శివయ్య ,ఓరుగంటి వీరయ్య ,చిమట వెంకటేశ్వరరావు,కుమార్, మోహన్ రావు,రాయలవరపు వరప్రసాద్,మక్కల చిలక రాజు,గుంజి నాగేశ్వరావు,మద్దిశెట్టి శ్రీను, షేక్ కాసిం,దేవల ఆదినారాయణ,కోటమర్తి జవహర్లాల్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, గంగారం అభివృద్ధి ప్రదాత దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) వారి తనయుడు మధుబాబు ఆధ్వర్యంలో నడుచుకుంటూ గ్రామాభివృద్ధికి, గ్రామస్తులకు సహాయ సహకారాలుగా ఉంటూ ఎల్లవేళలా వారి అడుగుజాడల్లో నడుచుకుంటామని అన్నారు. అనంతరం మధుబాబు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి సహకరిస్తానని,కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు.